క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం



కోస్గి: లయన్స్‌క్లబ్ కోస్గి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితకంటి వైద్యశిబిరం విజయవంతమైంది. స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ఈ శిబిరంలో కంటివైద్యులు భాస్కర్‌గౌడ్ పలువురికి కంటిపరీక్షలు చేశారు. వీరిలో 36మందికి కంటి సమస్యలు ఉన్న వారికి పాలమూరు జిల్లా కేంద్రంలోని లయన్ రాంరెడ్డి కంటి ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బెజ్జు వెంకట్రాములు, కో –శాధికారి కొటాల్ శంకర్, వెన్న శేఖర్, మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

బాలప్పకు సన్మానం



నారాయణపేట రూరల్ : జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన ఆకుల బాలప్పను శుక్రవారం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బీకేఎస్ రాష్ట్ర నాయకులు వెంకోబ మాట్లాడుతూ.. అందరికీ అందుబాటులో ఉంటు, పేదలకు నిరక్షరాస్యులైన క్షిదారులకు సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో అనంత్‌రెడ్డి, శరణయ్య, చిన్నయ్య, పెంటయ్య, విశ్వనాథ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..



కోస్గి: మండల పరిధిలోని బిజ్జారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. గ్రామానికి చెందిన సుమారు 30మంది కాంగ్రెస్‌లో చేరగా తిరుపతిరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని తిరుపతిరెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వీరు పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి విద్యాసాగర్, వెంకటేశ్వర్ రెడ్డి, అనంతయ్యతోపాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి ఉర్సు



మద్దూరు: మండలంలోని రెనివట్లలో ఉర్సు ఉత్సవాలు శనివారం నుంచి మూడురోజుల పాటు నిర్వహించనున్నట్లు దర్గ కమిటీ సభ్యులు శంషోద్దీన్, సలీం, ఇస్మాయిత్ తదితరులు శుక్రవారం తెలిపారు. శనివారం రాత్రి 11 గంటలు గంధం ఊరేగింపు, ఆదివారం ఉదయం రెట్టపట్లు, రాత్రికి సయ్యద్ కుత్బుద్దీన్ తఖీ ఖాద్రిచే ప్రసంగం, ఉర్సేషరీఫ్ దీపారాధన, సోమవారం జియారత్ ప్రసాద వితరణ ఉంటుందన్నారు.

అధ్వానంగా బీటీరోడ్డు

మాగనూర్: మండల కేంద్రం నుంచి వర్కూర్ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు అధ్వానంగా మారింది. ఈ రోడ్డు మార్గంలో చాలా చోట్ల కంకరతేలి, గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ప్రయాణికులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దారిలో ప్రయాణించాలంటే వాహనదారులు జంకుతున్నారు. అధికారులు స్పందించి, బీటీ రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు

నత్తనడకన భవన పనులు

మరికల్: సకాలంలో నిధులు మంజూరు కాకపోవడంతో మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. మండలంలోని శివారులో రూ. 7.50 కోట్ల నిధులతో అన్నిహంగులతో నిర్మిస్తున్న భవన పనులు గత రెండు నెలల నుంచి నత్తనడకన సాగుతున్నాయి. ప్రస్తుతం ఎన్నికలకోడ్ అమల్లో ఉండటంతో ఇప్పట్లో పెండింగ్ బిల్లులు వచ్చేలా కన్పించడం లేదు. ఇలా అయితే మరోఆరు నెలలైన నిర్మాణపనులు పూర్తయ్యేలా లేదు.



సరస్వతీ దేవిగా అమ్మవారు



మరికల్‌లో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నారాయణపేట రూరల్ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శక్తిస్వరూపిణి దుర్గమ్మ శుక్రవారం ఆరోరోజు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మండపాల్లో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాలను ఆరవరోజు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా కన్యాపూజ, పాదపూజ, హారతి కార్యక్రమాల అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఉడిపి పీఠం ధర్మప్రచారక్ కరణం రాఘవేంద్రచార్యుల ఆధ్వర్యంలో ప్రవచనం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అర్చకులు సోమశేఖరశర్మ, కమిటీ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, ఆత్మారాం, కన్న ఈశ్వరమ్మ, రాంరెడ్డి, శాంతానంద్‌పురోహిత్, శివానంద్, రాములు, సుధాకర్, నారాయణరెడ్డి, వరలక్ష్మి, వాణి, శేషమ్మ, పావని, ఇందిర పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని కన్యకారమేశ్వరీ ఆలయంలో శుక్రవారం దుర్గామాత సరస్వతీ దేవి అవతరంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా బీమేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు తీర్థప్రసాదలను అందజేశారు. అలాగే స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో మహిళలు కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు.

మక్తల్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శుక్రవారం వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారిని లక్ష్మి మాతా అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పట్టణంలో కన్యకా పరమేశ్వరీ ఆలయంలో వాసవీమాతాను 5లక్షల పదకొండువేల నూట పదహారు రూపాయాలతో కరెన్సీలతో అలంకరణ చేశారు. అనంతరం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

ఊట్కూరు: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఊట్కూరు, బిజ్వార్, పెద్దజట్రం గ్రామాల్లో శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మీదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమార్చన, అమ్మవారికి అలంకరణ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సంగంబండ రిజర్వాయర్ వద్ద మత్స్యకార్మికులు గంగాభవానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకుల బాలప్ప, నర్సింహులు, అంజి, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో వాసవీమాతా సరస్వతీ దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. పూజారి మధుసుదనాచారి, గుబ్బ గోపాల్, శ్రీనివాస్ దంతపులచే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలచే సాముహిక కుంకుమార్చన చేయించారు. ఈ సందర్భంగా కోలాటం, నృత్యాలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. నాగులు, విజయ్, రవి, రాజయ్య, శ్రీనివాస్, చంద్రశేఖర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నర్వ: మండలంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు లలిత త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని నర్వ, పెద్దకడ్మూర్, లంకాల్, బెక్కర్‌పల్లి, ఎల్లంపల్లి గ్రామాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నరగేశ్వర ఆలయంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారిని సరస్వతీ అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నారాయణపేటలో..



ఊట్కూర్‌లో మహాలక్ష్మీదేవీగా అమ్మవారు



నారాయణ పేటలో శక్తిపీఠంలో భక్తులకు అన్నదానం



మక్తల్‌లో..



: నర్వలో..





దామరగిద్దలో ..



మక్తల్‌లో ఆలయంలో

మక్తల్‌లో..



ఊట్కూర్‌లో డ్యాం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న మత్స్యకార్మికులు

ముమ్మరంగా తనిఖీలు



మాగనూర్: ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసుల తనిఖీలు ముమ్మరం చేశారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ.. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం ఇతరత్రా తరలించే వారిపై తగిన చర్యలుల ఉంటాయన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో దాబాలో మద్యం అమ్మకాలు జరిపితే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. అవసరల కోసం డబ్బులు తరలించే వారు తగిన రశీదులు ఉంచుకోవాలని తెలిపారు. రశీదులు లేని యెడల రూ. 50 వేల కంటే తక్కువ తీసుకెళ్లాలని సూచించారు.

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



మరికల్: మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యాలయంలో శుక్రవారం సరస్వతీ పూజ కా ర్యక్రమం నిర్వహించి 29మంది చిన్నారులకు సాముహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. వేదపండితులు వేముల వెంకటేశ్వర్లు శర్మ చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నారాయణపేట: నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చిన ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఆయన సతీమణి స్వాతిరెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయావార్డుల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మెనిఫెస్టోను వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని మరోసారి గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ మేరకు.. మండల అధ్యక్షుడు తిరుపతయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపల్లె అభివృద్ధిచెందిందన్నారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులకు ప్రచార పత్రాలను అందజేశారు. రాజవర్ధన్‌రెడ్డి, రాజేష్, రామయ్యశెట్టి, రాజులయ్య, వీరరాఘవరెడ్డి, విష్ణుకాంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, హన్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్నివీర్‌కు ఎంపికైన అభ్యర్థులకు సన్మానం



అభ్యర్థులను అభినందిస్తున్న హరినారాయణబట్టడ్

నారాయణపేట రూరల్: దేశ సేవకు తమ జీవితాన్ని అంకితం చేయాలని రక్షణ రంగాన్ని ఎంపిక చేసుకోవడం నేటి యువతకు ఎంతో ఆదర్శనీయమని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ హరినారాయణబట్టడ్ అన్నారు. ఇటీవల అగ్నివీర్‌కు జిల్లా నుంచి ఎంపికైన అభ్యర్థులకు పట్టణంలోని శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తను, తన కుటుంబం అంటు స్వార్థంతో ఆలోచించకుండా దేశమంతా తన ఫ్యామిలీగా భావించిన ఆర్మీవీరులు అభినందనీయులన్నారు. భవిష్యత్‌లో మరింత మంది రక్షణ రంగానికి ఎంపికయ్యే విధంగా వారియర్స్ డిఫెన్స్ అకాడమి కృషి చేయాలని, నిర్వహకుడు ఆంజనేయులును సైతం అభినందించారు. సీఐ రవిబాబు, ఎంఈఓ వెంకటయ్య, ప్రిన్సిపాల్ రామకృష్ణ, రిటైర్డ్ ప్రొఫెసర్ చంద్రయ్య, ఆత్మారా, రవికుమార్‌గౌడ్, మొల్గాన్‌జనార్ధన్, సత్యం, సాయినాథ్, ఉదయ్ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు విస్తృతం చేయాలి



దంపతులను సన్మానిస్తున్న లయన్ సభ్యులు

నారాయణపేట రూరల్: లయన్స్‌క్లబ్ సేవలు పల్లెలకు సైతం విస్తరించడానికి మరింత కృషిచేయాలని రైల్వేబోర్డు సభ్యులు కాట్రగడ్డ విజయలక్ష్మి, ఫుడ్‌కార్పొరేషన్ అధికారి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని చిన్నపిల్లల ఆస్పత్రి వద్ద 500మంది బీదవారికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆవిర్భావం తర్వాత బీద, మధ్యతరగతి కుటుంబాలకు వివిధ రకాలుగా సహాయ సహకారాలందుతున్నాయని, అత్యవసర సమయంలో సేవాభావంతో పనిచేసిన చరిత్ర ఉందన్నారు. అనంతరం దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో లయన్ సభ్యులు హరినారాయణ్‌బట్టడ్, వెంకటయ్య, సాయినాథ్, రవికుమార్‌గౌడ్, శ్రీనివాస్, జనార్దన్, ఆత్మారాం, సదానంద్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరీ ఆలయంలో విగ్రహ పున:ప్రతిష్ఠాపన



శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న భక్తులు



వేదపండితులను సన్మానిస్తున్న సభ్యులు

ఊట్కూరు: మండలంలోని చౌడేశ్వరి ఆలయంలో శుక్రవారం చౌడేశ్వరీ మాతా విగ్రహాన్ని పున:ప్రతిష్ఠంచారు. హకింపేటకు చెందిన వేదపండితులు రాజేష్‌శర్మ ఆధ్వర్యంలో మూడు రోజులుగా పూజలు చేసి విఘ్నేశ్వరుడు, సింహవాహనం, శిఖరం, చౌడేశ్వరీ దేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ముఖ్య అతిథులుగా రాయిచుర్ జిల్లా కల్లూరు పీఠాధిపతి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరిలో సేవాగుణం, దానగుణం, ఆధ్యాత్మిక చింతన ఉండాలన్నారు. అనంతరం ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ హన్మంతు, కిరణ్, కోటిసుభాష్, మోనప్ప, బుద్ది విఠోభ, కోటి, అశోక్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఆటాపాటలతో.. బతుకమ్మ సంబరాలు



నారాయణపేట రూరల్ : పట్టణంలోని వీధులన్ని శుక్రవారం బతుకమ్మ ఆటపాటలతో హోరెత్తాయి. ఆరవరోజు మహిళలు, యువతులు, చిన్నారులు వివిధ రకాలైన పువ్వులు, తంగెడుతో చక్కగా పేర్చి బతుకమ్మను తయారుచేసి సాంప్రదాయ వస్త్రాధారణతో ఆడి పాడారు. అనంతరం కొండారెడ్డిపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. .

ఉచిత శిక్షణ అభినందనీయం

దామరగిద్ద: ఆర్మీ, కానిస్టేబుల్ ఫలితాల్లో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందించి ఉద్యోగాల సాధనకు కృషిచేసిన కోచ్ మహేష్ సేవలు ప్రసంశనీయమని స్పోర్ట్స్ అకాడమి అథ్లెటిక్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ అన్నారు. శుక్రవారం కోచ్ మహేష్‌ను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా నిరుద్యోగ యువతకు శిక్షణ అందించిన మహేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేందర్, మాణిక్యప్ప, రాజు, పీఈటీ వెంకటప్ప, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన



15వ వార్డులో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోస్గి: పేద, బడుగు, బలహీన వర్గాల సమగ్ర అభివృద్ధితోపాటు సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పలు కాలనీల్లో కాంగ్రెస్‌కు ఓటేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోందన్నారు. అనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి వారి అభివృద్ధికోసం పనిచేస్తే ప్రస్తుత ప్రభుత్వం సొంత కుటుంబ అభివృద్ధికోసం పని చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, తుడుం శ్రీనివాస్, రమేష్‌రెడ్డి, నాయకులు నాగులపల్లి నరేందర్, జగన్మోహన్‌రెడ్డి, వార్ల బాల్‌రాజ్, ఆసీఫ్, ప్రబోత్తం, శ్రీనివాస్, చింటూ, సలీం, వినోద్ పాల్గొన్నారు.

ఇంటింటా మట్టిసేకరణ



నారాయణపేట రూరల్: దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న యోధుల ఇంటింటినుంచి సేకరించిన మట్టితో ఢిల్లీలో నిర్మిస్తున్న స్మారక స్థూపం పవిత్రమైన కార్యమని పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఎస్‌పీఎం నవీన్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మక్తల్, అప్పిరెడ్డిపల్లి గ్రామాల్లో మట్టిని సేకరించి ఢిల్లీకి పంపినట్లు తెలిపారు. మధు, ఉమాకాంత్, ఫక్రొద్దీన్, మహిపాల్ పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

మాగనూర్: కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాంపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. శాంతియుతంగా నిరసన చేపడుతున్నవంటి బలరాంపై అత్యాహత్నం కేసునమోదు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే పోలీసులు సెక్షను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు భరత్‌కుమార్, ఎస్ ఆంజనేయులు, వాకిటి వెంకటయ్య, డివైఫ్ఐ నాయకులు గొల్ల నరేష్, ఎస్ఎఫ్ఐనాయకులు సాయికేత్ పాల్గొన్నారు.

మరికల్: సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాంపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని శుక్రవారం మండలంలోని కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు తిరుపతమ్మ మాట్లాడుతూ.. తమపక్షాన పోరాటాలు చేసే వారిని కావాలనే ఉద్దేశంతోనే ఉద్యమాకారులపై కేసులు నమోదుచేయడం మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



మగనూర్‌లో నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు